
హైదరాబాద్ వార్త



# వేసవివేళ.. వాహనాలు జాగ్రత్త

**ఇంజన్‌లో మంటలతో కాలిపోతున్న కార్లు, బైక్‌లు**

**తగిన చర్యలు తీసుకోకపోతే తీవ్ర నష్టాలు తప్పవు**

**వాహనాలపట్ల కనీస జాగ్రత్తలు అవసరం**



హైదరాబాద్, మార్చి 29, ప్రభాతవార్త: భానుడు రోజురోజుకూ మరింత ఉగ్రరూపం దాల్చుతున్నాడు. జనం ఎండ నుంచి రక్షణ కోసం అనేక జాగ్రత్తలు తీసుకుంటున్నారు. జీవితంలో భాగమైన వాహనాలను మాత్రం అంతగా పటించుకోవడం లేదు. వర్షాకాలంలో రక్షణ లేకుంటే తడిసి తుప్పుపడతాయి. ఎండాకాలంలోనూ సమస్యలు తలెత్తుతాయి. సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే ఆర్థిక నష్టాలతోపాటు ప్రమాదాలకు గురయ్యేఅవకాశం ఉటుంది. ఇటీవల మెహదీపట్నం, హయత్‌నగర్ తో పాటు నగరంలోని వివిధ ప్రాంతాల్లో కారులో మంటలు వచ్చి కాలిపోయాయి. ఈనేపథ్యంలో వేసవిలో వాహనదారుల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రత్యేక కథనం.

**పెట్రోల్ ఆపివేయాలి..** ద్విచక్ర వాహనాన్ని నిలిపినప్పుడు తప్పనిసరిగా పెట్రోల్ ఆఫ్ చేయాలి. లేకపోతే పెట్రోల్ ఓవర్‌ఫ్లో అవుతుంది. ఇంజన్ నుంచి బయటకు లీకైతే కొద్ది దూరం వెళ్ళాక ఇంజన్ వేడికి మంటలు వచ్చే ప్రమాదం కూడా లేకపోలేదు. ఓవర్ ఫ్లో అయితే అందులో అయిల్ పూర్తిగా అవిరయ్యే వరకు బండి స్టార్ట్ కాదు. పెట్రోల్ బంకుల్లో ఎండా కాలం పుల్‌ట్యాంక్ పెట్రోల్ పోయించకూడదు. చాలావరకు ఆవిరైపోతుంది. అవసరం మేర పెట్రోల్ పోయించుకోవటం మంచిది.

**విశ్రాంతి అవసరమే..** ఎండలో కాస్త తిరిగొస్తే ఏ చెట్టు నీడనో, ఇంట్లోనో కాస్త విశ్రాంతి తీసుకుంటాం. బండికి కూడా విశ్రాంతి అవసరమే. సాధారణ రోజుల్లో కన్నా వేసవిలో ఇంజన్ వేడెక్కుతుంది. ఈసమయంలో ప్రతి 30కి.మీలకు ఒకసారి బండిని ఆపి ప్రయానిస్తే మేలు. కనీసం అయిదు నిమిషాలు ఆపి తిరిగి ప్రయాణం చేస్తే మంచిది. మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటలవరకు ద్విచక్రవాహనాలపై ప్రయాణించకపోవడమే మేలు. హెల్మెంట్ వాడితే ఎండనుంచి కూడా రక్షణ లభిస్తుంది.

**టైర్లు ట్యూబ్‌లు చెక్ చేసుకోవాలి..** తీవ్రమైన ఎండలో ప్రయానిస్తుంటే వేడివల్ల ట్యూబ్ పలిగిపోయే ప్రమాదం ఉంది. వాహనం వేగంలో ఉంటే తీవ్రగా యాలపాలయ్యే అవకాశం ఉంటుంది. ఎక్కువ పంక్చర్లు అయిన ట్యూబ్‌లను తొలగించకపోతే మళ్ళీమళ్లీ గాలిపోతుంది. కాబట్టి కొత్త ట్యూబ్‌లు వేసుకోవడం అవసరం. ఎండల వల్ల టైర్లలోనూ గాలి తగ్గే అవకాశం ఉటుంది. ఎప్పటికప్పుడు గాలిని చూసుకోవాలి.

**ఎండలో నిలిపితే ఎన్నో నష్టాలు..** ద్విచక్రవాహనాలు కార్లను మండే ఎండలో నిలపకూడదు. వీలైనంత వరకు నీడలోనే నిలపాలి. వాహనంపై రక్షణగా ఏదైనా కప్పాలి. లేదంటే వాహనం వేడెక్కడంతోపాటు రంగుపోయే ప్రమాదం ఉంటుంది. ద్విచక్రవాహనాలు పక్కస్టాండ్ చేసి నిలిపితే.. సూర్య కిరణాలు బండికి ఒకవైపు తగలటం వల్ల రంగు ఒకవైపు వెలిసిపోతుంది. మరోవైపు రంగు అలానే ఉంటుంది. ద్విచక్ర వాహనాన్ని ఎండలో నిలిపితే మళ్లీ దానిపై కూర్చోవడం కష్టమే.

**ఇలా చేస్తే మంచింది..** దూర ప్రాంతాలకు ప్రయాణించాల్సి ఉంటే ఉదయం ఎండకరాకముందే వెళ్ళాలి లేదా సాయంత్రం అయిదుగంటల తర్వాత బయలుదేరితే మంచింది. ఉష్ణోగ్రత 42దాటితే కార్ల విషయంలో మరింత జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. లేదంటే రేడియేటర్ ఏసీలలో సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. గ్యాస్ కిట్‌ద్వారా నడిచే వాహనాల్లో అయితే కిట్‌పై తెల్లని వస్త్రం లేదా గోనెసంచి కప్పటం ఉత్తమం. గ్యాస్ లీకేజీ ఉంటే వేసవిలో మరింత జాగ్రత్తగా ఉండాలి. కార్లలో కూలెంట్ స్థాయిని సరిచూసుకోవాలి. లేదుంటే రేడియేటర్ చుట్టుపక్కల వ్యర్థాలు ఉంటే మంటలు వచ్చి వహనాలు కాలిపోయే ప్రమాదముంది.

**కనీస జాగ్రత్తలు తప్పనిసరి..** వేసవిలో వాహనచోదకులు అన్ని జాగ్రత్తలు తీసుకుంటే మంచింది. కార్లలో వైరింగ్ లోపాలు వల్లనే ఎండవేడిమికి నిప్పురాజేసుకుని చెలరేగి కాలిపోతున్న సంఘటనలు ఇటీవల చాలాచూశాం. వాహనం ఇంజన్ స్థాయి మంచి వేడి పెరిగేలా నడపటం కూడా ఇందుకు దారి తీస్తుంది. వేసవిలో ద్విచక్రవాహనాలు 50.కి.మీ వేగానికి మించకుండా.. కార్లయితే 100కి.మీ వేగం లోపలే ఉండేలా నడపటం ఉత్తమం.

# నేటి శ్రీరామనవమికి ఆలయాలు సిద్ధం

చిక్కడపల్లి, మార్చి 29 ప్రభాతవార్త: నగరంలోని ఆలయాలకు శ్రీరామనవమి శోభ సంతరించుకుంది. ఈ నెల 30న జరిగే శ్రీ సీతారామచంద్రస్వామివారి కళ్యాణోత్సవానికి సంబంధించిన ఆలయాలన్నీ ముస్తాబవుతున్నాయి. భక్తులు పెద్దసంఖ్యలో ఆయా ఆలయాలను సందర్శించే అవకాశం ఉన్న కారణంగా వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఎండవేడి నుంచి భక్తులకు ఉపశమనం కలిగించే విధంగా చలువపందిళ్లు ఏర్పాటు చేస్తున్నారు. వివేక్‌నగర్ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో శ్రీరామనవమి వేడుకలకు సర్వాంగసుందరంగా రూపుదిద్దుకుంటోందని ఆలయం పునర్‌నిర్మాణ కమిటీ చైర్మన్ మురళీప్రసాద్, ఈవో మాచర్ల దేవనాథం వివరించారు. 29న రుద్ర హోమం, 30న శ్రీరామనవమి సందర్భంగా సీతారాములవారి కల్యాణం ఉంటుందన్నారు. 31న శ్రీరామపట్టాభిషేకం, ఏప్రిల్ 1న నవగ్రహ హోమం, 2న ఆదిత్యహృదయం హోమం, 3నగురు దత్తాత్రేయ దక్షిణామూర్తి రుద్ర మృత్యుంజయ హోమం, 4న హనుమత్ కార్యసిద్ధి హోమం, 5న హనుమద్వ్రతం, 6న హనుమాన్ జయంతి, 7న సీతారాము కళ్యాణం ఉంటుందన్నారు. భక్తులు అధికసంఖ్యలో ఆయా కార్యక్రమాలో పాల్గొని స్వామికృపకు పాత్రులు కావాలని కోరారు.

**శ్రీరామనవమికి ముస్తాబవుతున్న చిక్కడపల్లి శ్రీవారి ఆలయం**

పవిత్రమైన శ్రీరామనవమి ఉత్సవానికి చిక్కడపల్లి వేంకటేశ్వరస్వామి దేవాలయం సిద్ధమవుతోంది. శ్రీరామనవమి సందర్భంగా సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణోత్సవాన్ని వైభవోపేతంగా నిర్వహించాలని నిర్ణయించినట్లు ఆలయం వ్యవస్థాపక వంశీయుడు స్వర్గీయ జి.రాజేంద్రనాథ్‌గౌడ్ కుమారుడు జి.శ్రీనాథ్‌గౌడ్, ఆలయం సహాయ కమిషనర్ కె.రామాంజనేయులు వివరించారు. 30న ఉదయం సుప్రభాతసేవతో కార్యక్రమం ప్రారంభమవుతుందని, అనంతరం బిందెతీర్థము, బాలభోగము అనంతరం సీతారామచంద్రస్వామివారికి పంచామృతాభిషేకం, ఎదురుకోళ్ళు, కళ్యాణం ఉంటుందన్నారు. అనంతరం ఆరగింపు, హారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ, ఊరేగింపు ఉంటుందన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు. భక్తులు పెద్దసంఖ్యలో హాజరై స్వామి కృపకు పాత్రులు కావాలని కోరారు.



సిద్ధమవుతున్న శ్రీవారి ఆలయం

**బాగ్‌లింగంపల్లి సాయిబాబా ఆలయంలో..** బాగ్‌లింగంపల్లి శ్రీ షిరిడిసాయి బాబా ఆలయంలో 30న జరిగే శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయం వ్యవస్థాపక వైస్ చైర్మన్ పెదోళ్ళ గంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి ధర్మరాజ్‌గౌడ్ వివరించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అలంకరణలు, ఉత్సవానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు.

**ఉత్సవాలు జరిగే ప్రాంతాల్లో భారీ పోలీసు బందోబస్తు**

శ్రీరామనవమి ఉత్సవాలను పురస్కరించుకుని జరిగే స్వామివారి కళ్యాణోత్సవాలను పురస్కరించుకుని భద్రతా చర్యలు తీసుకుంటున్నట్లు చిక్కడపల్లి పోలీసుస్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎన్.సంజయ్‌కుమార్ వివరించారు.



నగర పోలీస్ కమిషనర్ సి.వి.ఆనంద్‌కు వినతి పత్రం అంద జేస్తున్న పాతబస్తీకి చెందిన వ్యాపారులు కిరణ్ తాహెల్,టి.సునీల్ కుమార్‌లు

## నగర పోలీస్ కమిషనర్‌ను కలిసిన పాతబస్తీ వ్యాపారులు

చార్మినార్, మార్చి 29 ప్రభాతవార్త : నగర పోలీస్ కమిషనర్ సి.వి.ఆనంద్‌ను బుధవారం ఘాన్సీబజార్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాతబస్తీ ఘాన్సీబజార్‌కు చెందిన పలువురు బంగారం,వస్త్రాల వ్యాపారులు కలిశారు. చంపా దర్వాజ హనుమాన్ మందిరంలో జరగనున్న శ్రీ హనుమానోత్సవ రథయాత్ర సందర్భంగా గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని, ఘాన్సీబజార్ డివిజన్‌కు చెందిన ప్రాంతాలను చార్మినార్ పోలీస్ స్టేషన్ పరిధిలో యధావిధిగా ఉంచాలని కోరుతూ వ్యాపారులు కిరణ్ తాహెల్, టి.సునీల్ కుమార్, ఆనంద్ రాఠీ, జగదీష్ శర్మ, గోపాల్ జాజులు నగర పోలీస్ కమిషనర్‌కు అందజేసిన వినతి పత్రంలో పేర్కొన్నారు. పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎబివిపి ఆధ్వర్యంలో నిరుద్యోగ నిరసన దీక్ష



నిరుద్యోగ నిరసన దీక్షలో పాల్గొన్న ఎబివిపి ప్రతినిధులు సభావట్ కళ్యాణ్ తదితరులు

చార్మినార్, మార్చి 29 ప్రభాతవార్త : టిఎస్‌పిఎస్‌పి పేపర్ లీకేజ్‌కి నిరసనగా బుధవారం ఎబీవిపీ కోఠీ జిల్లా కన్వీనర్ సభావట్ కళ్యాణ్ ఆధ్వర్యంలో పాతబస్తీలోని ప్రభుత్వ సిటీ కళాశాల వద్ద నిరుద్యోగ నిరసన దీక్ష జరిగింది. దీక్షలో పాల్గొన్న కళ్యాణ్ మాట్లాడుతూ టిఎస్‌పిఎస్‌సి కార్యదర్శి, చైర్మన్‌లను తొలగించాలని, సిట్టింగ్ జడ్జి లేదా సిబిఐతో విచారణ జరిపించాలని, ప్రశ్న పత్రాల లీకేజి కుంభకోణం తెర వెనుక ఉన్న ప్రభుత్వ పెద్దలు, అధికారులను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి నితిన్, అధ్యక్షులు దిలీప్, రాష్ట్ర బాలికల కన్వీనర్ సిరి వెన్నెల, ఎస్‌ఎఫ్‌డి కన్వీనర్ రాహుల్, విగ్నేష్, టౌన్ వైస్ ప్రెసిడెంట్ సుభాష్, రేసేంద్ర, నితిన్, సందీప్ పాల్గొన్నారు.

## డ్రైవర్ ప్రాణాలు కాపాడిన కండక్టర్

కంటోన్మెంట్, మార్చి 29 ప్రభాతవార్త: విధి నిర్వాహణలో డ్రైవింగ్ చేస్తుండగా చాతినొప్పి రావడంతో డ్రైవర్ ప్రాణాలు కాపాడేందుకు సహకరించిన కండక్టర్ సామెల్‌ను డిపో మేనేజర్ అభినందించారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. రాణిగంజ్ డిపోలో పనిచేస్తున్న డ్రైవర్ ఎండి మెహినుద్దీన్, కండక్టర్ గదరాజు సామెల్‌లు ఇరువురు మంగళవారం సికింద్రాబాద్ నుంచి పటాన్ చెరువు రూట్ 219లో విధులు నిర్వహిస్తున్నారు. విధులు నిర్వహిస్తుండగా పటాన్ చెరువు సమీపంలోని ఇక్రీ సాట్ స్టేజివద్దకు రాగానే డ్రైవర్‌కు భరించలేని చాతినొప్పి వచ్చింది. కండక్టర్ సామెల్ వెంటనే అప్రమత్తమై బస్సులో ప్రయాణం చేస్తున్న ప్రయాణికులను మరో బస్సులో ఎక్కించి డ్రైవర్‌ను పటాన్ చెరువులోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చేర్పించి చికిత్స చేయించి ప్రాణాలు రక్షించారు. డ్రైవర్ ప్రాణాలు కాపాడేందుకు ప్రత్యేక చొరవ తీసుకున్న కండక్టర్‌ను బుధవారం రాణిగంజ్ డిపో మేనేజర్ లక్ష్మిధర్మ, అసిస్టెంట్ మేనేజర్ ట్రాఫిక్ సరితాదేవి, డిపో సిబ్బంది కండక్టర్ సామెల్‌ను అభినందించారు.

## ప్రశాంత వాతావరణంలో శ్రీరామ నవమి ఉత్సవాలను జరుపుకోవాలి

**శ్రీరామ నవమి ఉత్సవ సమితి అధ్యక్షులు డాక్టర్ భగవంత్‌రావు, ప్రధాన కార్యదర్శి గోవింద్ రాఠి**



శ్రీసంత్ భోమారామ్ జీ మహారాజ్(భా) శ్రీరామ నవమి అధ్యక్షులు డాక్టర్ భగవంత్‌రావు, ఈచిత్రంలో గోవింద్‌రాఠిలు

గోషామహల్, మార్చి 29ప్రభాతవార్త: ప్రశాంత వాతావరణంలో శ్రీరామ నవమి ఉత్సవాలను జరుపుకోవాలని భాగ్యనగర్ శ్రీరామ నవమి ఉత్సవ సమితి అధ్యక్షులు డాక్టర్ భగవంత్‌రావు, ప్రధాన కార్యదర్శి గోవింద్ రాఠిలు తెలిపారు. క్రాంతికారి శ్రీసంత్ భోమారామ్ జీ మహారాజ్(భా)ను ఘనంగా సన్మానించారు. ఈమేరకు బహెతీభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గురువారం సీతారాంబాగ్‌లో శ్రీరామ కళ్యాణోత్సవాన్ని నిర్వహించిన అనంతరం శోభయాత్రను మధ్యాహ్నం 1గంటలకు ప్రారంభమవుతుందన్నారు. ఈ శోభయాత్రకు కాశీసుమేరు పిఠాధీశ్వర్ యతి సామ్రాజ్ అనంత్ శ్రీవిభూషిత్ జగద్గురు శంకరాచార్యస్వామి, నరేంద్రనంద సర్వసతిజీ మహారాజ్, విచ్చేయనున్నట్లు తెలిపారు. శ్రీరామ నవమి శోభయాత్రకు రాజకీయాలకు అతీతకంగా ప్రతి ఒకరు తరలిరావాలన్నారు. ఎలాంటి పుకార్లు నమ్మవద్దన్నారు. శాంతి భద్రతలను కాపాడేందుకుగాను పోలీసులకు భక్తులు, ప్రజలు సహకరించాలన్నారు. ఈ శోభయాత్రలు సుల్తాన్‌బజార్ హన్‌మాన్‌టేకిడిలోని హన్‌మాన్ వ్యాయంశాల పబ్లిక్ స్కూల్‌లో భారీ బహిరంగసభ జరుగుతుందన్నారు. దారిపొడవునా శోభయాత్రకు వచ్చే భక్తులకు అన్నప్రసాదాలు అంద చేయడం జరుగుతుందనాన్నారు. ఈసమావేశంలో ఉత్సవ ప్రతినిధులు మాజీ కార్పొరేటర్ వై.కృష్ణ, శ్రీరామ్‌వ్యాస్, నర్సింగ్‌పూరియా, నటరాజ్ నామ్‌దారి, నారాయణ సాడా, మహేందర్ వ్యాస్, పాల్గొన్నారు. కాగా సీతారాంబాగ్, ఆకాష్‌పురి, దూల్‌పేట్, జాలిహన్ మాన్, పురానాపూల్, జుమ్మెరాత్‌బజార్, చుడీబజార్, బేగంబజార్‌ఛత్రి, కోల్సా వాడి, భర్తన్‌బజార్, సిద్దింబర్‌బజార్, గౌలిగూడ, పుత్లీబౌలి, కోఠి, ఆంధ్రాబ్యాంకు, హన్‌మాన్‌వ్యాయంశాల పబ్లిక్ స్కూల్‌లో జరిగే బహిరంగసభ వరకు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ముందుజాగ్రత్త చర్యగా సమస్యాత్మకమైన ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు పోలీసులు తెలిపారు. శాంతిభద్రతలను కాపాడేందుకుగాను అన్నివర్గాల ప్రజలు పోలీసులకు సహకరించాలన్నారు.

## కేంద్రం బిసిలను చిన్నచూపు చూస్తుంది

**దేశవ్యాప్తంగా కులగణన చేయాల్సిందే: మంత్రి శ్రీనివాస్‌గౌడ్**



ఛలోఢిల్లీ పోస్టర్ ఆవిష్కరిస్తున్న శ్రీనివాస్‌గౌడ్, గుజ్జకృష్ణ, భూపేష్‌సాగర్

హైదరాబాద్, మార్చి 29,ప్రభాతవార్త: దేశవ్యాప్తంగా జరిగే జనగణనలో కులగణన చేయాల్సిందేనని రాష్ట్ర ఎక్సైజ్, క్రీడలశాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం బిసి సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, గ్రేటర్ అధ్యక్షులు భూపేష్‌సాగర్‌ల ఆధ్వర్యంలోని ప్రతినిధి బృందం మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను ఆయన నివాసం మర్యాదపూర్వకంగా కలిసి ఈనెల 3,4 తేదీల్లో ఢిల్లీలో జరిగే హాలో బిసి – ఛలోఢిల్లీ కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు. అనంతరం మంత్రి చేతుల మీదుగా చలోఢిల్లీ పోస్టర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ బిసి సంక్షేమసంఘం చేపట్టే ప్రతి కార్యక్రమానికి తమ మద్దతు ఉంటుందని ఢిల్లీలో జరిగే కార్యక్రమానికి తాను కూడా హాజరవుతానని తెలిపారు. ముఖ్యంగా కేంద్రప్రభుత్వం బిసిలను అన్నిరంగాల్లో చిన్నచూపు చూస్తుందని, జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు, బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు ప్రవేశపెట్టాలన్నారు. కేంద్రప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థలన్నింటినీ ప్రైవేట్‌పరం చేస్తూ ప్రజాధనాన్ని ఆదానీలు అంబానీలకు పంచిపెడుతుందని దీనిపై పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. మంత్రిని కలిసినవారిలో స్టేట్ జనరల్ సెక్రటరీ నందగోపాల్, యూత్ కన్వీనర్ రాజ్‌కుమార్, రాము ,కీర్తిలత తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ హటావో ఆటో డ్రైవర్ బచావో

**వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకే ఆటోడ్రైవర్ల మద్దతు**




సమావేశంలో మాట్లాడుతున్న అమానుల్లాఖాన్

సైఫాబాద్, మార్చి 29 ప్రభాతవార్త: సిఎం కెసిఆర్ మాయ మాటల్లో చిక్కుకుపోయిన ఆటో డ్రైవర్లు తమ రక్షణ కోసం 'కెసిఆర్ హఠావో ఆటో డ్రైవర్‌కు బచావో' అనే నినాదంతో ఉద్యమించాలని తెలంగాణ ఆటో డ్రైవర్స్ జెఎసి పిలుపునిచ్చింది. గత 9 సంవత్సరాలుగా కెసిఆర్ ప్రభుత్వం ఆటో డ్రైవర్ల డిమాండ్లను, సంక్షేమాన్ని విస్మరించి మాయమాటలతో కాలయాపన చేస్తూ వస్తున్నదని జెఎసి ఆరోపించింది. ఇక సహించేది లేదని నగరంలోని వేలాది మంది ఆటో డ్రైవర్లు తమ డిమాండ్ల సాధన కోసం ఉద్యమించాలని జెఎసి రాష్ట్ర కన్వీనర్ ఎం.డి.అమానుల్లాఖాన్ పిలుపునిచ్చారు. బుధవారం ఎన్ఎస్ ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అమానుల్లాఖాన్ మాట్లాడుతూ డ్రైవర్ల డిమాండ్ల సాధన కోసం ఏప్రిల్ 30వ తేదీన 'ఆటో బంద్' చేపడతామని నూతన సచివాలయం ప్రారంభోత్సవాన్ని అడ్డుకుంటామని, కెసిఆర్ ప్రగతి భవన్ నుంచి భయటకు రాకుండా వేలాది అటోలతో అడ్డుపడతామని హెచ్చరించారు.

**కాంగ్రెస్ పార్టీకే ఆటో డ్రైవర్ల మద్దతు..** గడిచిన ఎన్నికల్లో ఆటో డ్రైవర్లు ఏ పార్టీకి మద్దతు ఇస్తే ఆ పార్టీ ఘన విజయం సాధించిందని 9 సంవత్సరాలు పాటు టిఆర్ఎస్ పార్టీకి ఆటో డ్రైవర్లు మద్దతు ఇచ్చి మోసపోయారని, బిఆర్ఎస్‌కు మద్దతు ఇచ్చేది లేదని, ఇక నుంచి ఆటో డ్రైవర్లు కాంగ్రెస్ పార్టీకే మద్దతు ఇస్తారని, కాంగ్రెస్ పార్టీపై తమకు పూర్తిగా నమ్మకం ఉందని కాంగ్రెస్ పార్టీ వచ్చే ఎన్నికల్లో విజయం సాధిస్తుందని తమ డిమాండ్లను అమలు చేస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## సికింద్రాబాద్ నియోజకవర్గాన్ని అగ్రగామిగా తీర్చిదిద్దుతా

**డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్**



కార్యాక్రమంలో ప్రసంగిస్తున్న డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్

సికింద్రాబాద్, మార్చి 29 ప్రభాతవార్త : అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ముఖ్యమంత్రి కేసీఆర్ సంకల్పమని డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ అన్నారు. పేద ప్రజలకు ఉపకరించే పథకాలను అమలు పరచడంలో తెలంగాణ రాష్ట్ర స్థానంలో నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. సీతాఫల్‌మండిలో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం బుధవారం జరిగింది. హైద్రాబాద్ జిల్లా బీఆర్ఎస్ ఇంచార్జి డాక్టర్ దాసోజు శ్రవణ్, సికింద్రాబాద్ పార్లమెంటరీ ఇంచార్జి తలసాని సాయికిరణ్, స్థానిక కార్పొరేటర్లు సామలహేమ, కంది శైలజ, లింగాని ప్రసన్నలక్ష్మీ, బీఆర్ఎస్ యువనేతలు తీగుళ్ల కిషోర్‌కుమార్ గౌడ్, రామేశ్వర్‌గౌడ్, నేతలు లింగాని శ్రీనివాస్, కరాటేరాజు ఇతర నేతలతో పాటు పెద్దయెత్తున కార్యకర్తలు పాల్గొన్న ఈ సమ్మేళనంలో డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధించుకునేందుకు ఎన్నో ఉద్యమాలు చేయాల్సి వచ్చిందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో జరిగిన పోరాటానికి తెలంగాణ రాష్ట్రం లభిందచిందని, అన్ని వార్గాలను కలుపుకుపోతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్నారని అన్నారు. ప్రజల అవసరాలను ముందుగా గుర్తించి వివిధ సంక్షేమ పథకాలు అమలు జరుపుతున్నారని తెలిపారు. సికింద్రాబాద్ నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అగ్రగామిగా తీర్చిదిద్దుతున్నా మని పద్మారావు గౌడ్ తెలిపారు. 50 సంవత్సరాలలో జరుగ నన్ని అభివృద్ధి పనులు 9 సంవత్సరాల కాలంలో జరిగాయని తెలిపారు. తలసాని సాయికిరణ్ యాదవ్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో బీఆర్ఎస్ తన సత్తాను చాటుకుంటుందని తెలిపారు.

## వైణిక విద్వాంసురాలు శ్రీమణికి జీవనసాఫల్య పురస్కారం



జీవనసాఫల్య పురస్కారంతో శ్రీమణిని సత్కరిస్తున్న శోభారావు, అన్నపూర్ణ, శ్రీలక్ష్మి, జయలలిత, నరసింహారావు

నాంపల్లి, మార్చి 29 ప్రభాతవార్త : ప్రముఖ వైణిక విద్వాంసురాలు, సమాజ సేవకురాలు సూరంపూడి శ్రీమణికి ప్రముఖ సాంస్కృతిక సంస్థ సంగమం ఫౌండేషన్ జీవనసాఫల్య పురస్కారంతో ప్రదానంచేసి ఘనంగా సత్కరించింది. ఈ పురస్కారాన్ని ముఖ్యఅతిథిగా విచ్చేసిన పద్మశ్రీ అవార్డు గ్రహీత, ప్రముఖ ఆధ్యాత్మిక గాయని డా. శోభారాజు, గౌరవ అతిథులు ప్రముఖ సినీ, టీవి నటీమణులు అన్నపూర్ణ, శ్రీలక్ష్మి, జయలలిత, సినీదర్శకుడు రేలంగి నరసింహారావు తదితర ప్రముఖ అతిథులతో కలిసి శ్రీమణికి అందించి ఎంతగానో అభినందించారు. శ్రీమణి ఒక గొప్ప కళాకారిణిగా, సేవామూర్తిగా, మహిళా నాయకురాలిగా బహుముఖీన ప్రతిభతోపాటు మంచి మనసున్న వ్యక్తి అని, ఆమె నిరాడంబరత, సేవాతత్పరత అందరికీ ఆచరణీయమని ఆమె సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జబర్దస్త్ కళాకారుడు సునామీ సుధాకర్, అప్పారావు, నటుడు బాలాదిత్య, గాయకుడు వేణు సంగమం అధ్యక్షుడు సంజయ్‌కిషోర్ తదితరులు పాల్గొని శ్రీమణిని అభినందించారు. ఈ సందర్భంగా ఆమె జీవిత విశేషాలతో కూడిన ప్రత్యేక డాక్యుమెంటరీ చిత్రాన్ని ప్రదర్శించారు.



టిడిపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళ్లర్పిస్తున్న టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, తెలంగాణ టిడిపి అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్, అచ్చం నాయుడు, నటుడు బాలక్రిష్ణ తదితరులు



## 10వ తరగతి పరీక్షలకు ప్రత్యేక బస్సులు : ఆర్ఎం.సి.హెచ్.వెంకన్న

కంటోన్మెంట్, మార్చి 29 ప్రభాతవార్త: 10వ తరగతి ఎస్ఎస్సీ బోర్డు పరీక్షలు రాసే విద్యార్థులు వివిధ పరీక్ష కేంద్రాలకు వెళ్లే ప్రాంతాలకు ప్రత్యేక బసు ్సలను ఏర్పాటు చేస్తున్నామని ఆర్టీసి సికింద్రాబాద్ రీజినల్ మేనేజర్ సి.హెచ్. వెంకన్న తెలిపారు. జెబిఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆర్.ఎం.మాట్లాడుతూ ఏప్రిల్ 3వ తేదీ నుంచి 13వ తేదీ వరకు జరగనున్న 10వ తరగతి వార్షిక పరీక్షలు రాసే విద్యార్థుల సౌకర్యార్థం సికింద్రాబాద్ రీజినల్ పరిధి లో ఉదయం 8 గంటల నుంచి ఆయా పరీక్ష కేంద్రాలకు బస్ సర్వీస్‌లు నడుపుతున్నామన్నారు. 11 డిపోల నుంచి 218 పరీక్ష కేంద్రాలకు విద్యార్థుల సౌకర్యార్థం బస్ సర్వీస్ లను ఏర్పాటు చేశామన్నారు. పరీ క్షలు రాసే విద్యార్థులు ఆల్ టికెట్, గతంలో తీసుకున్న ఉచిత బస్ పాస్ చూపిస్తే ఉచితంగా బస్‌లో ప్రయాణం చేయవచ్చు న్నారు. అదే విధం గా ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో కూడా ప్రయాణం చేయవచ్చన్నారు.

## రైళ్లపై రాళ్లు రువ్వడం, రైల్వే ఆస్తులను నష్టం చేస్తే చట్టపరమైన చర్యలు

కంటోన్మెంట్, మార్చి 29 ప్రభాతవార్త: రైళ్లు నడిచే సమ యంలో రైళ్లపై రాళ్లు రువ్వడం, రైల్వే ఆస్తులను నష్టం కలిగించే సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని దక్షిణ మధ్య రైల్వే ఆర్‌పిఎఫ్ తెలిపింది. వందే భారత్ ఎక్స్‌ప్రెస్ వంటి రైళ్లపై రాళ్లదాడి జరిగితే ఆర్‌పిఎఫ్ చట్ట ప్రకారం శిక్షపడాల్సి వస్తుందన్నారు. ఈ సమస్యను అరికట్టడానికి ప్రజలు సహక రించాలని విజ్ఞప్తి చేసింది. ఇలాంటి ఘటనలకు పాల్పడే నేరస్థులపై రైల్వే చట్టంలోని సెక ్షన్ 153 ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు. అదే విధంగా 5 సంవత్సరాల వరకు జైలు శిక్ష అనుభవించాల్సి వస్తుందన్నా రు. జాతీయ ఆస్థులకు నష్టం కలిగించే ప్రయాణికులకు తీవ్ర గాయాలు కలిగించే చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడకుండా ఉండాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## అత్యున్నత పద్మశ్రీ ఆవార్డు గ్రహీతకు సన్మానం



పద్మశ్రీ ప్రొ.రామ కృష్ణారెడ్డిని సన్మానిస్తున్న డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి

తార్నాక, మార్చి 29 ప్రభాతవార్త: సాహిత్య రంగంలో ప్రొ.రామకృష్ణారెడ్డికి ఇటీవల కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ ఆవార్డు అందజేసిన సందర్భంగా బుధవారం ప్రొ. రాకృష్ణారెడ్డిని తార్నాకలో ఉండే ఆయన నివాసంలో నగర డిప్యూటీ మేయర్ శ్రీలతశోభన్ రెడ్డి దంపతులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి పద్మశ్రీ పురస్కారం రావడం మన రాష్ట్రానికే కాకుండా నగరానికి ఎంతో గర్వకారణం అన్నారు. సాహిత్యరంగంలో ఎన్నోఏళ్లుగా సేవలందిస్తున్న రామకృష్ణారెడ్డికి ఆలస్యంగానైనా ఆవార్డు వరించడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం ప్రొ.రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ 16 సంవత్సరాలుగా తాను దేశవ్యాప్తంగా వివిద రాష్ట్రాల్లో ఉండే ఆదివాసీలను కలిసి వారితోనే రోజుల తరబడి ఉండి వారి బాషను తెలుసుకొని రాసుకొని తెలుగు, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో డిక్షనరీని రాయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు బండి గణేష్, బీఆర్ఎస్ నాయకులు అంజి, గాయత్రి అపార్ట్‌మెంట్ అసోసియేషన్ సభ్యులు రాములు, జాయింట్ సెక్రటరీ నాయుడు, రాజమోహన్, చారి, ముఖేష్, రమణి, అంజలి, లలిత పాల్గొన్నారు.

## ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 29, ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని మూసాపేట డివిజన్ గూడ్‌షెడ్ రోడ్డులో బుధవారం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా తెలుగుదేశం నేతలు పార్టీ జెండాను ఆవిష్కరణ చేసి పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీకి చెందిన మల్కాజగిరి పార్లమెంట్ మాజీ ఉపాధ్యక్షులు ఉప్పు రామ కృష్ణ, కొత్తపల్లి రాముగౌడ్, రమేష్‌గౌడ్, జానకమ్మ, చందు, శ్రీనివాస్‌గౌడ్, మల్లేష్‌గుప్తా, బిక్షపతి, నగేష్, భాస్కర్, పూర్ణ, శ్రీకాంత్, రామారావు, సతీష్, నరేష్‌ముదిరాజ్, నాయకులు పాల్గొన్నారు.

### కేక్ కట్ చేసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం కెపిహెచ్‌బి కాలనీ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జెఎన్‌టియు సర్కిల్‌లోని ఎన్‌టిఆర్ విగ్రహానికి టిడిపి శ్రేణులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం తెలుగుదేశం జెండాను ఆవిష్కరించి, తెలుగుదేశం పార్టీ పుట్టిన రోజును అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర నాయకులు ఉప్పల పద్మాచౌదరి, డివిజన్ సీనియర్ నాయకులు షేక్ సత్తార్, అట్లూరి దీపక్, శివసత్యనారాయణ, వేములపల్లి రాజా, వాసిరెడ్డి లక్ష్మీనారాయణ, రోశయ్య, రమాదేవి, ఉమా, సుబ్బారావు పాల్గొన్నారు.

## స్టాండింగ్ కౌన్సిల్స్‌ని నియమించటం అభినందనీయం

### తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి

ధర్నాచౌక్, మార్చి 29, ప్రభాతవార్త: సామాజిక న్యాయం పాటిస్తూ హెచ్ఎండిఏ పరిధిలోని 37 మున్సిపాలిటీలకు నూతన మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్స్‌ను నియమించటం అభినందనీయమని తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి కొనియాడారు. బుధవారం ఆయన కవాడిగూడలో విలేఖరులతో మాట్లాడుతూ 37మంది న్యాయవాదులను మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్స్‌గా నియమించిన ముఖ్యమంత్రి కేసీఆర్, పురపాలక శాఖామంత్రి కేటీఆర్, తెలంగాణ అడ్వకేట్ జనరల్ బి.ఎస్.ప్రసాద్, తెలంగాణ న్యాయవాద ఉద్యమ నేత గంద్ర మోహన్‌రావులకు ఆయన ధన్యవాదములు తెలిపారు.

## తక్కువ వయస్సులో జూనియర్ సివిల్‌జడ్జి భావనకు ఘనసత్కారం

నాంపల్లి, మార్చి 29 ప్రభాతవార్త : జూనియర్ సివిల్‌జడ్జిగా అతి తక్కువ వయస్సులో తెలంగాణ హైకోర్టు చేత ఎంపిక చేయబడిన కంజియ్ భావనను జస్టిస్ అభినంద్‌కుమార్ షావలి మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి పాపిరెడ్డి, 4వ అదనపు మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి హేమంత్‌కుమార్, స్పెషల్ సెషన్స్ కోర్టు జడ్జి జయకుమార్, మెట్రోపాలిటన్ న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్‌జడ్జి రాధిక జైశ్వాల్, మెట్రోపాలిటన్ క్రిమినల్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మహేష్‌రాజే తదితరులతో కలిసి ఘనంగా సత్కరించి ఎంతగానో అభినందించారు.

## శతక పద్య విశారదుడు శేషప్ప కవి : ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్



కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, రఘుశ్రీ, కళావిఎస్.జనార్ధనమూర్తి తదితరులు

చిక్కడపల్లి, మార్చి 29 ప్రభాతవార్త: నరహరి శతకం, నృసింహ శతకం, నృకేసరి శతకం వంటటి శతకాలు ఆధ్యాత్మిక చింతనతో పాటు సామాజిక సందేశ ఫలితంగా అందించిన శేషప్ప 'శతక పద్య విశారదుడు' అని రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ అన్నారు. త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో గానసభ నిర్వహణలో జరుగుతున్న 'శతాబ్ది పూర్వ మహనీయుల యాదిలో' కార్యక్రమంలో భాగంగా అధ్యక్షుడు కళావిఎస్.జనార్ధనమూర్తి అధ్యక్షతన శేషప్ప కవి సంస్మరణ సభ జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన బండ శ్రీనివాస్ మాట్లాడుతూ పోతన, సోమనాధుడు వలనే శేషప్ప కవి ఇంటి పేరు తన గ్రామం ధర్మపురినే పెట్టుకున్నారన్నారు. గుడిలో పూజారిగా చాలిచాలని వేతనంతో జీవితం గడిపిన శేషప్ప కవి తెలంగాణ ప్రాంతం మాండలికలు తన రచనలలో ఉపయోగించారన్నారు. ఈ సభలో ప్రముఖ కవి రఘుశ్రీ, తెలంగాణ బీసీ కమిషన్ సభ్యుడు ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పాతబస్తీలో ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం



కార్యక్రమంలో పాల్గొన్న టిటిడిపి రాష్ట్ర నాయకులు డాక్టర్.ఆవుల భరత్ ప్రకాష్,రవీంద్రచారినాయకులు

చార్మినార్, మార్చి 29 ప్రభాతవార్త : హైదరాబాద్ పాతబస్తీలోని చార్మినార్, యాకుత్‌పుర అసెంబ్లీ నియోజకవర్గాలలో బుధవారం టిడిపి 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పాతనగరం టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. చందూలాల్ బేలా చౌరస్తా, గౌలిపుర ప్రాంతాలలో జరిగిన కార్యక్రమాలలో టిడిపి నాయకులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి పార్టీ ఎండాను అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి నాయకులు డాక్టర్. ఆవుల భరత్ ప్రకాష్, పెద్దోజు రవీంద్రా చారి, టిడిపి నాయకులు జోగేందర్ సింగ్, బి.వై.శ్రీ కాంత్, సల్లా శైలేష్ కుమార్, ఎం.యాదయ్య, రాములు, రాజ్‌కుమార్, జి.మాధవరావు, మహ్మద్ చాంద్ పాషా, అశోక్ కుమార్, కుమార్ స్వామి, పి.శ్రీనివాస్, నితీష్ కాగడా, అభినయ్, అనికేత్, అభిషేక్, రిషికేష్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.







అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకునేందుకు

# ఆరోపణలు చేయడం సరైంది కాదు

**బస్తీ డెవలప్‌మెంట్ కమిటీ ప్రతినిధులు పెండెం మనోహార్, మాచెర్ల కొండయ్య**



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఆజాద్ చంద్రశేఖర్ నగర్ డెవలప్‌మెంట్ కమిటీ ప్రతినిధులు పెండెం మనోహార్, కొండయ్య, కోటేశ్వర్ రావ్, వేణుగోపాల్ తదతరులు

అడ్డగుట్ట, మార్చి 29 ప్రభాతవార్త: అడ్డగుట్ట డివిజన్‌లో ఆజాద్ చంద్రదశేఖర "నగర్‌లో ప్రభుత్వం నిర్మించిన జెఎన్ఎన్.యుఆర్ఎం, డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల ఫ్లాట్ల కెటాయింపు ల్లో ఎలాంటి అక్రమాలు జరగలేదని స్థానికంగా నివాసం ఉంటున్న అర్హులైన లబ్ధిదారు లకే ఫ్లాట్ల కెటాయింపు జరుగుతుందని బస్తీ డెవలప్‌మెంట్ కమిటీ ప్రతినిధులు పెండెం మనోహార్, మాచెర్ల కొండయ్య, డి.స్వరూప, సి.హెచ్.వేణు గోపాల్, డి.కోటేశ్వరావ్‌లు తెలిపారు. ఏసిఎస్ నగర్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ బస్తీలో కొందరు కుట్రపూరితంగా వ్యవహారిస్తూ బస్తీ అభివృద్ధి కార్యక్రమాలకు ఆటంకపరుస్తూ లేనిపోని ఆరోపణలు చేస్తున్నారన్నారు. బస్తీలో నివాసం ఉంటున్న ప్రేమలత అనే మహిళ అభివృద్ధి కార్యక్రమాలకు అడ్డుపడుతూ లేనిపోని ఆరోపణలు చేస్తుందన్నారు. బస్తీలో నిర్మించిన 48 డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లకు వచ్చే 6వ తేదీన డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ చేతుల మీదుగా ప్రారంభం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బస్తీ పెద్దలు వెంకయ్యమ్మ, మల్లమ్మ, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత సిఎం సాధన కోసం ఎన్నికల పోరాటానికి సిద్ధం కండి

**వడ్లమూరి కృష్ణస్వరూప్ పిలుపు**



సభలో ప్రసంగిస్తున్న వడ్లమూరి కృష్ణస్వరూప్

సైఫాబాద్, మార్చి 29 ప్రభాతవార్త: దళిత సిఎం సాధన కోసం ఎన్నికల పోరాటానికి సిద్ధం కావాలని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు, సుప్రీంకోర్టు న్యాయవాది వడ్లమూరి కృష్ణస్వరూప్ తెలంగాణలోని దళిత బహుజన పౌర సమాజానికి పిలుపు నిచ్చారు. రాజ్యాంగానికి వ్యతిరేకం గా దోపిడీ ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తున్న ప్రధాని నరే ంద్రమోదీ, సిఎం కెసిఆర్ పాలనలో దళితలకు రక్షణ లేదని 77 వసంతాల స్వాతంత్ర్య భారతావనిలో నేటికి దళిత బహుజనులకు సామాజిక న్యాయం జరగలేదని, ఆర్థిక అసమానతలు ఈ మనువాద దోపిడీ ప్రభుత్వాలను పెంచి పోషించాయని ఆరోపించారు. బుధవారం హిమాయగ్‌నగర్‌లోని సత్యనారాయణ భవన్‌లో జరిగిన పార్టీ 5వ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర అవిర్భావ లక్ష్యాన్ని, దళిత బహుజనుల ప్రగతిని కెసిఆర్, మోదీ ప్రభుత్వాలు అడ్డుకున్నాయని ఆరోపించారు. దీనికి బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ పార్టీలు బాధ్యులని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు డా.వి.ఎల్.రాజు, సిరివేరు వసంతరావు, ఇటికాల గణేష్, డి.శ్రీనివాస్, వరద జ్యోతి, మద్దెల ప్రవీణ్‌కుమార్, చిప్పరి సుబ్బారావు, పెండ్యాల సుచంద్రరావు పాల్గొన్నారు.

### శాస్త్రీ నగర్‌లో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం : లింగాని ప్రసన్న

అడ్డగుట్ట,మార్చి 29 ప్రభాతవార్త: శాస్త్రీ నగర్ బస్తీ వాసులందరికి ఉపయోగపడే విధంగా అన్ని హంగుళతో కమ్యూనిటీ హాల్‌ను నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని అడ్డగుట్ట డివిజన్ కార్పోరేటర్ లింగాని ప్రసన్న శ్రీనివాస్ తెలిపారు. బుధవారం అడ్డగుట్టలోని శాస్త్రీ నగర్ బస్తీ వాసులకు ఉపయోగపడే విధంగా కెటాయించిన కమ్యూనిటీ హాల్ స్థలాన్ని ఆమె పర్యవేక్షించారు. ఈ సందర్భంగా లింగాని మాట్లాడుతూ డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ సహాయ సహకారాలతో అడ్డగుట్ట డివిజన్ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామన్నారు. ఆయా ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను దశాల వారిగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నగర గ్రంథాలయ డైరెక్టర్ లింగాని శ్రీనివాస్, జిహెచ్ఎంసి ఏఈ వేణు, సర్వేయర్, యమున, బిఆర్ఎస్ నేతలు ఎండి ఇస్మయిల్, గౌస్, దేవయ్య, శ్రీరామ్ నాయక్,వడ్లూరి రవి, గోపి, మల్లేశ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### హమాలీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



మార్కెట్ అధికారులతో మాట్లాడుతున్న సీఐటీయూ నాయకులు జహంగీర్ సాగర్

మెహిదీపట్నం, మార్చి 29, ప్రభాతవార్త : గుడిమల్కాపూర్ మార్కెట్‌లో పనిచేస్తన్న హమాలీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ సీనియర్ నాయకులు జహంగీర్ సాగర్ ఆధ్వర్యంలో బుధవారం మార్కెట్ అధికారులను కలిసి కోరారు.ఈ సందర్భంగా పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అధికారులకు అందించి సమస్యలను పరిష్కరించాలన్నారు. అనంతరం నాయకులు జహంగీర్ సాగర్ మాట్లాడుతూ..మార్కెట్‌లో పనిచేస్తున్న హమాలీ కార్మికుల సమస్యలను అధికారులు పరిష్కరించడం లేదని ఆవేదవ్యక్తం చేశారు. వేసవి ప్రారంభం కావడంతో మార్కెట్ ఆవరణలో తాగునీటి కుండలను ఏర్పాటు చేసి దాహాన్ని తీర్చాలన్నారు. ప్రస్తుతం ఉన్నటువంటి తాగునీటి ట్యాంక్‌లో పురుగులు వస్తున్నాయన్నారు. ఆయన వెంట హమాలీలు అశోక్, శివం, గురు, గంగురు, మౌలాన్‌లు ఉన్నారు.

### విద్యుత్‌సంస్థలో ఎస్సీ,ఎస్టీలకు అన్యాయం జరిగితే ఊరుకోం

**లంబాడీల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్**

హైదరాబాద్, మార్చి 29,ప్రభాతవార్త: తెలంగాణ విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న ఎస్సీ,ఎస్టీ ఉద్యోగులకు అన్యాయం చేయాలని చూస్తే సహించేది లేదని లంబాడీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్ అన్నారు. ఈమేరకు బుధవారం ఎస్సీ,ఎస్టీలకు జరుగుతున్న అన్యాయాలపై ట్రాన్స్‌కో,జెన్‌కో సిఎండీ ప్రభాకర్‌రావును కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం రాజ్‌కుమార్ జాదవ్ మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్ల అమలుతోపాటు కాన్సీక్వెన్షియల్ సీనియారిటీ పాటించకుండా అన్యాయం చేయాలని చూస్తున్నారన్నారు.









## ఉచిత వైద్యసేవలు బేష్ : ఎమ్మెల్యే వివేకానంద్



ఐసియును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్

దుండిగల్, మార్చి 29 ప్రభాతవార్త: నగరశివారు దుండిగల్‌లోని అరుంధతి వైద్య శాలలో అత్యాధునిక మైన పరికరాలతో ప్రజలకు ఉచితంగా అందిస్తున్న వైద్యసేవలు అభినందనీయమని ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. బుధవారం వైద్యశాలలో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం(ఐజేయు) మేడ్చల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈసందర్భంగా వైద్యశాల చైర్మన్ మర్రి లక్ష్మణ్‌రెడ్డి వైద్యశాలలో అందిస్తున్న సేవలను ఎమ్మెల్యేకు వివరించడంతో పాటు అన్ని విభాగాలను చూపించారు. ఉచితంగా అన్ని రక్షపరీక్షలతో పాటు సిటిస్కాన్, ఎంఆర్ఐ సేవలను సైతం అందిస్తున్నట్లు తెలిపారు. స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ మల్కాజిగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున వైద్యసేవలను అందించడం గొప్ప విషయమన్నారు. జర్నలిస్టులు తమ ఆరోగ్యాల విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. మేడ్చల్ జిల్లా అధ్యక్షులు బాల్‌రాజ్ మాట్లాడుతూ ఈ వైద్యశిబిరంలో 105 మంది జర్నలిస్టులు ఆరోగ్యపరీక్షలు నిర్వహించుకున్నారని, వైద్యశాల యజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విరాహాత్‌అలీ, ఐజేయు కార్యవర్గ సభ్యులు సత్యనారాయణ, రాష్ట్ర కోశాధికారి మహిపాల్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు వెంకట్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్‌రామ్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు నాగేంద్రచారి, కుత్బుల్లాపూర్ అధ్యక్షులు శ్రీనివాస్, కార్యదర్శి సాయిబాబా, వివిధ ప్రెస్‌క్లబ్‌ల అధ్యక్షకార్యదర్శులు, పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

## బలగం నటుడికి సన్మానం



కొంపల్లి, మార్చి 29 ప్రభాతవార్త: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా, కుటుంబ బంధాలను తెలియజేస్తూ తీసిన బలగం సినిమా కొమురయ్య పాత్రధారి సుధాకర్‌రెడ్డితో కలిసి బుధవారం బీఆర్ఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు కొంపల్లి సినీప్లానెట్‌లో బలగం సినిమాను వీక్షించారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ బలగం సినిమా డైరెక్టర్ వేణుని అభినందించారు. అనంతరం కొమురయ్య పాత్రధారి సుధాకర్‌రెడ్డిని ఎమ్మెల్సీ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఐఐసీ చైర్మన్ బాలమల్లు, సివిల్ సప్లై కార్పొరేషన్ మాజీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, నిజాంపేట్, దుండిగల్, కొంపల్లి మున్సిపాలిటీల కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

### కాలనీ అభివృద్ధికి సహాయ, సహకారం



కె.ఎం.ప్రతాప్‌ను శాలువాతో సన్మానిస్తున్న సంక్షేమ సంఘం సభ్యులు

పేట్‌బషీరాబాద్, మార్చి 29 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ పరిధి భూమిరెడ్డినగర్ సంక్షేమ సంఘం రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికైనందున కమిటీ సభ్యులు బుధవారం రంగారెడ్డి మాజీ డీసీసీ అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు కె.ఎం. ప్రతాప్‌గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కె.ఎం.ప్రతాప్ మాట్లాడుతూ కాలనీ అభివృద్ధికి సహాయ సహకరాలందిస్తానన్నారు. అనంతరం సంక్షేమ సంఘం సభ్యులు కె.ఎం.ప్రతాప్‌ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు భూపాల్‌రెడ్డి, సభ్యులు మల్లేషం,లక్ష్మణాచారి, శేఖర్‌రెడ్డి, ఉపేందర్, రమేష్, ప్రవీణ్, నాగరాజు పాల్గొన్నారు.





